# ధనుస్సు రాశి - మాస ఫలాలు

**జనవరి**:- క్రమశిక్షణతో అవకాశములను, చక్కగా సద్వినియోగ పరచుకోవలసిన కాలము. నాగ సింధూరమును ధరించుట, అష్టమూలికా తైలముతో..నిత్య దీపారాధనమును చేయుట ఇవి మేలును చేస్తాయి. " శుభకార్యములను నెరవేర్చగలుగుట అదృష్టమని భావించండి. ప్రభుత్వము, ప్రైవేట్ సంస్థల సహకారము లభిస్తుంది. స్త్రీలకు, స్వయం అభివృద్ధి ప్రణాళికలు కామధేనువు వలె మేలును చేస్తాయి. గతములో ఆగి పోయిన లబ్ధి, లాభము, ప్రయోజనములు, పదవులు మున్నగునవి. మీ దరికి చేరుతాయి. మాట పట్టింపులతో.... నష్టపోయే అవకాశమును నివారించుకోండి. " పక్షపాత ధోరణితో- వ్యవహరించారన్న నిందలు ప్రచారములో ముందుంటాయి. ఇవి సంతానము మీద ప్రభావమును చూపించే అవకాశము ఉన్నది. విదేశీ యాన ప్రయత్నములు, కంప్యూటర్ ఉపాధి అవకాశములు ప్రాప్తిస్తాయి. అవసరము ఉన్నది. అష్టముఖి రుద్రాక్ష ధరించడం వలన శుభం కలుగుతుంది.

**ఫిబ్రవరి** :- మీ పాదముల కండరములకు సంబంధించిన ఇబ్బందులు తప్పక పోవచ్చును. స్త్రీలకు విద్యా-ఉద్యోగములు, శుభకార్యాధి విషయములు ప్రారంభములోనే మంచిగా ఉపయోగిస్తాయి. రాజకీయ పదవీ ప్రాప్తి గలదు. గృహ సమస్యల విషయములో చూపిన నిర్లక్ష్యమునకు తగిన మూల్యమును చెల్లించ వలసి ఉంటుంది. సంతానము, సహోదర వర్గము వలన కొన్ని ఇబ్బందులు, మీ పేరు ప్రఖ్యాతులకు సంకట స్థితిని సూచిస్తుంది. నిలువ ధనమును సత్కార్యముల కొరకు... స్వతంత్రించి ఖర్చు చేస్తారు. ఫలితములు అనుకూలముగా ఉన్నా, లేక పోయినా.... ప్రేమాభిమానములతో మీరక్త సంబంధీకులను, సంతానమును ఆదరిస్తారు. అష్టమూలికా తైలముతో దీపారాధనములను చేయండి! మంచి జరుగుతుంది. విదేశీ సంబంధిత ఉద్యోగములు ప్రాప్తిస్తాయి.

MULUGU.COM

**మార్చి**:- ప్రజా సంబంధమైన వృత్తులలోని వారికి విశేష ఆదరణ, గుర్తింపు కలుగుతుంది. ఆర్థిక స్థితిలో పురోగతి, విదేశీ ద్రవ్య యత్నములు ఫలించుట, రాకీయ పదవీ ప్రాప్తి, ప్రభుత్వ సంస్థలలో సలహా దారులుగా నియమింప బడుట...సంభవము. గ్రహణ దోష పరిహారము కొరకు జాగ్రత్తలను పాటించాలి. అష్టమూలికా తైలముతో నిత్య దీపారాధనమును చేయుట శ్రేయస్కరము! నిత్యమూ నారాయణ స్తోత్ర కవచములను పఠించుట, భూతదయను చూపుట, కాలభైరవ తంత్రము ఆచరించుట మేలును చేస్తాయి. క్రయ,విక్రయములలో లాభమును ఆర్జిస్తారు. పిత్రార్జితము వంటి పూర్వీకుల ఆస్తి వ్యవహారములను వివాదాస్పదములు గాకుండా జాగ్రత్తను వహించాలి. సాంకేతిక లోపములు, స్వల్ప కారణములు గొప్ప అవకాశములకు అడ్డుపడే అవకాశము ఉన్నది. సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించండి, నవగ్రహ దోషాలను నివృత్తి చేసుకోండి.

**ఏప్రిల్**:- వివిధ సమాచార సాధనములను ఉపయోగం చేసికొనుట వలన తగిన ప్రయోజనములను, విజ్ఞానమును సాధిస్తారు. కీళ్ళ నొప్పులు, కండరముల నొప్పులు మీ దైనందిన జీవితమును కొంత ఇబ్బందికి గురి చేస్తాయి. నిత్యము అష్టమూలికా తైలముతో దీపారాధన మహాలక్ష్మికి ఆరావళి కుంకుమార్చనలను చేయుట వలన మేలుగలుగును. స్త్రీలు అదృష్టమునకు దగ్గరగా ఉండి, అన్ని రంగములలోనూ రాణిస్తారు. ఆర్థిక స్థితి బాగుంటుంది. కీర్తి, గృహ, వాహన అధికార, ఉద్యోగ, ఉన్నతావకాశముల వంటివి లభించ గలవు. నిత్య దేవతార్చనము మేలుచేస్తుంది. ఆరోగ్య విషయములో గ్రహ స్థితి సంతృప్తి కరముగా లేదు. బంధువుల వలన మానసిక శాంతి గోచరిస్తున్నది. వృత్తి, ఉద్యోగాలలో మార్పులు చేస్తారు. అనుకున్నది సాధించగలరు.

**మే**:– వృత్తి, వ్యాపారములకు,ఆర్థిక స్థితి అనుకూలిస్తుంది. విదేశీ వ్యవహారములు, స్పెక్యులేషన్స్, విద్యా సంబంధితమైన వ్యాపారములు అనుకూలముగా ఉండి, లాభముల దిశలో నడుస్తాయి. ఉద్యోగులకు ప్రమోషన్స్ అనుకూల బదిలీలు, ప్రాదాన్యతలు పెరుగుట వంటివి జరుగుతాయి. కాంట్రాక్ట్ వ్యాపారములు, నూనె, అపరాలు,ధాన్య వ్యాపారములు బాగుంటాయి. కుటుంబ పరమైన అభివృద్ధి, మనశ్శాంతి సంభవము. వాహన సౌకర్యము, తత్సంబంధిత వ్యాపార వ్యవహారములు సానుకూల మగును. నిర్వహిస్తున్న సంస్థలు అభివృద్ధి పథములో నడుస్తాయి. ఆర్థికముగా లోటు కలిగినప్పటికీ మనస్సుకు సంతృప్తి బంధువులు, మిత్రులతో.... ప్రతిష్ఠ పెరుగుతుంది. రాజకీయ అధికార ప్రాప్తి నిస్సంశయముగా లభిస్తుంది. శిక్షణ మంచి మార్పులకు దారి తీస్తుంది. నాగసింధూరం ధరించి, అష్టమూలికా గుగ్గిలంతో నిత్యం ధూపం వేయడం వలన మేలు జరుగుతుంది.

**జూన్**:– శ్రమకు తగిన గుర్తింపును పోరాడి తెచ్చుకోవలసి వస్తుంది. వ్యాపార విషయములకు కొంత వరకు అనుకూల కాలము! స్థిరముగా చేస్తున్న వృత్తి, ఉద్యోగములకంటే ఇతరత్రా చేయు వ్యాపారములను వృద్ధి పరచుకొని తద్వారా చాలా వరకు లబ్ధిని పొందగలుగుతారు. ఉపాయముతో చాలా విషయములను విజయవంతము చేస్తారు. అదృష్టములు కలిసి వచ్చే విషయముల కన్నా కృషి మాత్రమే తగినట్టి ఫలితమును ఇస్తుంది. ఆస్తి పంపకములో నిందారోపణలు రావచ్చును. ప్రత్యర్థుల దాడి నుండి తప్పుకొనుట కష్టమౌతుంది. ఇతర మార్గములను రహస్యముగా అన్వేషిస్తారు. స్థిరాస్తుల అమ్మక విషయము ఆలస్యము అవుతుంది. స్త్రీలు ఒక్క ఆరోగ్య విషయములోన తప్ప మిగతా అన్ని విషయములలోనూ ఆధిక్యమును కలిగి ఉంటారు. నిత్యం తెల్ల జిల్లేడు వత్తులతో దీపారాధన చేయడం శుభప్రదం.

MULUGU.COM

**జూలై**:– అనేక గండముల నుండి బయట పడుతున్నందు వలన మీ ప్రత్యర్థులకు ఈర్ష్యాదులు ఎక్కువ అవుతాయి. సాధారణ అనారోగ్యము తప్ప దీర్ఘ రోగములు దరికి చేరవు. క్రమ శిక్షణలను కలిగి యుండుట, నిత్యమూ అష్టమూలికా తైలముతో, దీపారాధనము చేయుట, ఆంజనేయ స్తుతి చేయుట ఇవి ఉపయుక్తము లౌతాయి. శత్రువుల నుండి ఏ ముప్పు రాదు. వ్యవహారములు ఆటంకములు లేకుండా సాగిపోతాయి. ప్రయాణములు లాభిస్తాయి. గతములో మధ్యవర్తిత్వమును వహించిన తాలూకు వ్యవహారములు కొద్ది వివాదాస్పదముగా మారతాయి. మానసిక అసంతృప్తి ఉన్నా రాజీ పడతారు. స్త్రీలు రాజకీయములలో విశేషముగా రాణిస్తారు. వీరికి అన్ని రంగములలో అభివృద్ధి తప్పదు. విదేశీ అవకాశములలో ఈ రాశి వారికే శుభము కలుగు సూచనలు ఎక్కువగా ఉన్నాయి.

**ఆగస్టు**:– సంతాన ఆధ్యాత్మిక విషయములు సంతృప్తిని ఇస్తాయి. భార్యవైపు బంధువులకు, సహాయమును చేస్తారు. వివాహాది శుభకార్యములలో రాజీలేని ధోరణి అవలంభిస్తారు. సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తారు. నాగ సింధూరం ధరించడం వలన మేలు జరుగుతుంది. ఓర్పు నశించి అభిప్రాయములను నిర్మొహమాటముగా తెలియ చేసి, కొన్ని బాధ్యతల నుండి తప్పుకుంటారు. కొందరికి ఉద్వాసనను పలుకుతారు. భూమి, గృహము, రియల్ ఎస్టేట్ వ్యాపారములు నత్త నడకను నడుస్తాయి, బంధువుల వద్ద ధనము చిక్కున పడుతుంది. చివరి నిముషములో స్థిరాస్తి కొనుగోలునకు ఆ ధనము ఉపయోగ పడుతుంది.

**సెప్టెంబరు**:– కాలము కలసి రానప్పుడు చక్రవర్తులే అరణ్య వాసములను చేస్తారు. యాచించారు. మీ పట్ల అనుచితముగా ప్రవర్తించిన వారి తీరులోని ఆకస్మిక మార్పులు, మీకు ఆశ్చర్యమును కలిగించవచ్చును. ఆపదలో మీ సహాయము కొరకు లేని అభిమానములను ఒలక పోస్తారు. ఈ సారి అర్హులకు సహాయము

చేయండి. పొగడ్తలకు, కట్టు కథలకు ప్రాధాన్యత నిచ్చే పద్ధతులను దుష్ప్రచారములను గమనించి తగిన మరమ్మత్తులను చేయగలుగుతారు. " గృహ సంబంధమైన విషయములను పూర్తిగా నిర్లక్ష్యము చేస్తున్నార"న్నభావన మీ వారందరి లోనూ కలుగుతుంది. వాస్తవములను పరిశీలించి, లోపములున్నప్పుడు సరిదిద్దుకుంటే తప్పులేదు. కృత్రిమముగా ఏర్పడే చికాకులు ఇబ్బందిని కలిగించ వచ్చును. ముందు జాగ్రత్తలను వహించండి. పన్నులు వసూలు చేయు అధికారులతో ఇబ్బందులు రావచ్చు. ఏమైనా ఇది జాగ్రత్త వహించాల్సిన కాలము.

**అక్టోబరు**:- ఆర్థిక పరమైన లోటు పాటులను ఉద్యోగము నందలి ఒడిదుడుకులను అధిగమిస్తారు. కుటుంబంలో కలహాలు అభివృద్ధి పురోగతికి అడ్డుగా నిలుస్తాయి. పాత విషయాలు, లోపాలు, తిరిగి తెరపైకి వస్తాయి. లేని ఉద్దేశ్యాలు ఆపాదించబడతాయి. మీరు ద్వేషించివ వ్యక్తులే మీకు ఆత్మీయులని ఆరోపణ వస్తుంది. ఆర్థికపరమైన అంశాలు అనుకూలం. మీ ప్రతిభ విదేశాలలో సైతం రాణిస్తుంది. మీ వాళ్ళకు ప్రభుత్వ పరమైన స్కాలర్ షిప్స్, స్కీమ్స్ ద్వారా లబ్ధి చేకూరుతుంది. ప్రేమ సంబంధిత వైవాహిక సంబంధిత విషయాల్లో మీ అంచనాలు తలక్రిందులు అవుతాయి. వ్యాపారంలో లాభాలు బాగుంటాయి. వ్యాపార విస్తరణకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు ఆలస్యం అవుతాయి. అష్టమూలికా తైలముతో దీపారాధన చేయండి! మానసిక ప్రశాంతతో కార్య జయమునకు యత్నములను మరింత అధికము చేయండి.

**నవంబరు** :- అస్తవ్యస్తముగా నున్న చాలావ్యవహారములను మీ వ్యక్తిగత ప్రతిభతో చక్కదిద్దుతారు. ఉపద్రవములను, నష్టములను నివారించ గలుగుతారు. మీకు సంప్రాప్తించిన మంచి అవకాశంతో మీ వర్గానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేస్తారు. వారసులను పైకి తీసుకు రావాలన్న ఆలోచన కార్యరూపం దాలుస్తుంది. చిన్న, చిన్న విషయాలకు కలహాలు పెట్టుకొని సమాజంలో పరువు పోగొట్టుకునే మీ వర్గం వల్ల ఇబ్బందులు, నష్టం ఎదురవుతాయి. వాళ్ళను అదుపు చేయడంలో మీరు వైఫల్యం చెందుతారు. స్థాయికి తగని వ్యక్తులను ప్రోత్సహించారన్న అపప్రద వస్తుంది. ఆత్మీయ వర్గంతో బంధుత్వానికి ప్రయత్నాలు చేస్తారు. నిర్ణయాలు అటువైపు నుండి వాయిదా పడతాయి. లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేసి నిత్యము రుద్ర కవచమునూ, విష్ణు సహస్ర నామమునూ పారాయణమును చేయుట వలన మేలుజరుతుంది.

**డిశంబరు**:- పాత స్నేహితుల కూటమిలో కొంతమంది క్రొత్త వ్యక్తులు చేరుస్తారు. సమిష్టిగా నూతన వ్యవహారములను నిర్వహించే విషయము మీద స్పష్టమైన అవగాహనకు వస్తారు. అనుకున్న కార్యక్రమాలు, అభివృద్ధి ఈ సంవత్సరం సంతృప్తి కరంగానే ఉంటాయి. ఆత్మీయ వర్గంలో ముఖ్యమైన వాళ్ళు దూరంకారణంగా మనో భారం అవుతుంది. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన,నాగ సింధూరం ధరించ మంచిది. గురు మోఢ్యమికాలంలో ఆరోగ్య, ఆర్థిక, విషయాలు కొంత సమస్యగా మారతాయి. సమ ఉజ్జీలతో పోటీ వద్దు. వ్యవహార సంబంధమైన వివరణలు ఇవ్వొద్దు. కొనుగోలు చేసిన వాటి విలువ కృత్రిమంగా తగ్గించే యత్నాలు జరుగుతాయి. స్థిరంగా ఉండండి. దూర ప్రాంత ప్రయాణములు తప్పక పోవచ్చును. నష్టపోకుండా లాభాలతో బైట పడతారు. విద్యార్థినీ, విద్యార్థులు మేథోదక్షిణామూర్తి రూపులను ధరించుట మంచిది.

MULUGU.COM